# ఓ ప్రేమ కథ

శేషగిరిరావు




ఒరేయ్! విశ్వనాధం, ఒరేయ్ చలపతీ! మిమ్మల్ని ఎనాటమీలో డిస్టింక్షన్ చేశారోయ్! గట్టిగా అరుచుకొంటూ రూంలోకి వచ్చాడు రాంబాంబు ఉరఫ్ రాంబాబు.

'మా నాయనే! మాబాబే, ఎంత శుభవార్త చెప్పేవురా. అయితే ఈ నాల్గేళ్ళను కూడ వేస్తున్నమాట. అసలు పరీక్షకెళ్తేనే పాసవుతామని గ్యారంటీలేదు. అలాంటిది: పరీక్షకే పంపకపోతే మనగతేంటి? ఏంటంట???' కొంచెం విరక్తి, కొంచెం దిగులు మరికొంచెం నిరాశ నిండిన టోన్‌తో అన్నాడు విస్సు ఉరఫ్ విశ్వనాధం.

'అధైర్యపడకుము మిత్రమా! అధైర్యపడకుము. స్వల్ప యత్నమునకే నీవింత చింత చెందినచో, దశమయత్నము విఫలమైన నా పరిస్థితి ఎటులుండవలె? అసంతానవకాశము లిచ్చినది మన విశ్వవిద్యాలయము. 'వైద్యకళాశాల మహారాజ పోషకులు' అని బిరుదులిచ్చిరి మన సహవిద్యార్థులు. కావున వీరోచితముగా పోరాడెదము. అంతిమ విజయము మనదే. నేడు కాకున్న రేపైనను మనము వైద్యులమయ్యెదము. ఇది తధ్యము'. ఈజీచైర్‌లో కూర్చొని చార్‌మినార్ కాలుస్తున్న చలపతి నాటక ఫక్కీలో సముదాయించాడు విశ్వనాధంని.

'కటకటా! నేనీ దుఃఖమును భరింపలేను. చావైన ప్రసాదింపవేల దైవమా!' తనవంతు డైలాగు చెప్పాడు విశ్వనాధం.

'హోల్డాయండ్రా. మీ డ్రామా భాషే మిరూను. చంపుకు తింటున్నారు. అసలు పరీక్ష కెళ్ళనీయటంలేదని దిగులెందుకురా? కురీ ఇమ్యూన్ అయిపోయారు ఇలాంటి వార్తలకి' నెమ్మదిగా మాటలు పెట్టాడు రాంబాబు.

'లేదురా రాంబాబు! జుగుప్సమాయే చదువేమాయె. అందులో ఈ మెడికల్ చదువులు బోల్డుమాయె. దిగులు చాలా ఎక్కువగ ఉంది. ఓ పద్యంపే పడేయ్. 'లీలిమ'లో నూంఛి ఇంగ్లీషు పిక్చరుంది పోతాం.'

'డబ్బులు, దానికీ బాకు సంబంధం లేనవి ఏం లేవుగాని అంతగా కావాలంటే ఆ డ్రాయర్‌లో నేవదాను పాటలపుస్తకం ఉంది. తీసుకో.' బాయిడ్‌లో 'వాల్యూలాడ్

ఓసేజెన్' చదువుతూ జవాబిచ్చాడు రాంబాబు

'ఛీ! వెధవా! తమాషాగా ఉందిరా? డొక్క చీల్చేస్తాను. డోలుకట్టేస్తాను. ప్రిన్స్‌పాల్ ఆఫీసుకి కొట్టుకుంటూపోయి అక్కడ సత్యాగ్రహం చేస్తాం. డిటెన్ అయినవాళ్లను చూస్తే అందరికీ లోకువే. చివరికి, ఆ తోటీగాడు కూడ 'బాబుగారు! ఈసారికూడ పరీక్ష కెళ్లటంలేదా?' అని అడుగుతాడు. డిటెన్ అయినవాళ్లుకూడ మనుషులేనని, వాళ్లకీ మనస్సనేది ఒక టుంటుందని అది పగిలితే అతికించడానికి గమ్మెక్కడ దొరకదనీ, వీళ్లకి తెలియదా? తెలియదా అంట? అది సరేగాని, ఓ రెండుంటే పడేయ్. 'ద్వారక'కి పోయి కొంచెం కడుపులో ఏదైనా పడేసుకొంటాం' రూంలో అటూ ఇటూ పచార్లు చేస్తూ పొగ రింగు రింగులుగా వదలుతూ అన్నాడు చలపతి.

'నే నొక్కమాట చెప్తాను వినంర్రా. మరి ఒక్కక్లాసుకు కూడ వెళ్ళకుండా, డిటెన్ చేశారని డిపార్ట్‌మెంట్ వాళ్ల మీద పడి ఏడవడం ఎందుకు? క్లాసులకు సరిగ్గా వెళ్తే మిమ్మల్ని ఎవరు డిటెన్ చేస్తారు చెప్పండి. అందులో మన ఎనాటమీ ప్రొఫెసరు దేవుడిలాంటి వాడు.'

'ఇప్పుడేం చెప్పలేం. ఓ అర్ధయినా పడేయ్. సిగరెట్లు కొనుకుంటాం. కుసుమ, వనజ రాధ కాలేజీనుంచి వచ్చేవేళయింది. వాళ్ళని ఇంట్లో దింపిరావాలికదా!

'ఒరేయ్, చలపతీ! మెడికల్ కాలేజీలో చేరింది చదువుకోడానికా లేకపోతే అమ్మాయిలకి బాడిగార్డుల్లా పనిచేయడానికా? అసలు సిగ్గులేదంట్రా. గొప్పగా చెప్పుకొంటున్నారు'

'నీకెందుకు మేం బాడిగార్డులుగానైనా పనిచేస్తాం బంట్రోతులుగానైనా చేస్తాం. మధ్య నీకెందుకు ఏడుపు. మానవసేవయే మాధవసేవ అమ్మాయిలసేవయే అమరుల సేవ. కాబట్టి మేం అమ్మాయిల వెనుక వెడుతూ ఉంటాం. నువేమో మేగజైన్‌లో వచ్చు అనూరాధ ఫోటో కత్తిరించుకొంటూ ఉండు.' అని అంటూ రాంబాబు ఇచ్చిన అర్ధరూపాయి తీసుకొని బయటకి వెళ్లిపోయారు. చలపతి, విశ్వనాథం,

# ఒక ప్రేమకథ

చలపతి, విశ్వనాథం, రాంబాబు మెడికల్ స్టూడెంట్లు. కృష్ణానగర్‌లో ఒకరూం తీసుకొని దాంట్లో బతుకుతున్నారు. వీళ్లందరిలో రాంబాబు రెగ్యులర్ స్టూడెంట్, ఏ పరీక్షకూడా రెండోసారి వెళ్లకుండా పాసయ్యిన ఘటం. చిన్నతరహా కవి. అప్పుడప్పుడు చిన్నచిన్న గేయాలు బుల్లిబుల్లి పద్యాలు రస్తూ ఉంటాడు. ఒకసారి అతని అదృష్టంకొద్దో, దురదృష్టం కొద్దో ఒకవీక్లీలో అతనిగేయం పడింది. కాని పాపం రాంబాబు బదులు రాంబాంబు అని అచ్చు తప్పుపడింది అప్పట్నుంచి అతని మిత్రుల తనికి రాంబాంబు అని నామధేయం ఇచ్చారు. ఇక విశ్వనాథం నాల్గోసారి ఎనాటమీ ఫిజియాలజీలకి వెళ్తున్నాడు. బల్సారాయుడు. అతడు తీరిక వేళల్లో నిద్రపోతూ ఉంటాడు నిద్ర పోనప్పుడు తింటూ ఉంటాడు. ఇవి రెండూ చేయనప్పుడు రోడ్లమీద తిరుగుతూ ఉంటాడు. అవి ఉంటే చాలు అతని జీవితంలో, ఎంతో సంతోషంగా గడిపేస్తాడు. చివరికి మన హీరోగారి సంగతి తెల్సుకుందాం. చలపతి ఇతనిపేరు తెలియని వాళ్లుండరు, మెడికల్ కాలేజీలో. ఎనాటమీలో పదోఘాన్ని మొన్ననే చూశాడు. చలపతిగురించి బుజ్జి జోకొకటి చెప్పకొంటూంటారు జూనియర్స్. చలపతి పన్నెపుడు, అంటే నాలుగోసారి ఎనాటమీ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్‌కు వెళ్తున్నప్పుడు 'స్క్రూ' దాకనినాడు తేలేదంట. అప్పుడు మనోడు కేంటీన్‌లో ఎవరిదగ్గరైనా తీసుకొవచ్చనే ధీమాతో పరీక్ష పదినిమిషాలు ఉందనగా వచ్చాడంట. కేంటీన్‌లో ఎవర్నడిగినా మేం ఇవ్వం అంటే మేం ఇవ్వం మేంకూడ పరీక్షకు వెళ్తున్నాం అనే అన్నారంట. అప్పుడు చలపతికి బోల్డు కోపం వచ్చి వినుగుచెందిన విక్రమార్కుడిలా మొహం పెట్టుకొని 'స్క్రూ' లేకపోతే డిసెక్షన్‌కు రానివ్వరు. డిసెక్షన్ చెయ్యకపోతే పరీక్ష పాసవ్వడం అసంభవం. కాబట్టి ఒక్కోబరుకు వెళ్తే పోలే అనుకొని వచ్చేశాడంట. అది ఎంతవరకు నిజమో మనకు తెలియదు, కాని 'స్క్రూ' వేసుకొని చేతిలో

ఫోర్‌సెప్స్ పట్టుకొని ఎనాటమీ థియేటరు గేటుదగ్గరనుంచుంటేమాత్రం అచ్చం ట్యూటరులా ఉంటాడు. అతని క్లాసుమేట్సు చాలమంది ఇప్పుడు పి. జి. లు అతని జూనియర్లు చాలమంది అతనికిపుడు సీనియర్లు అతని సబ్‌జూనియర్లు మాత్రం అతనికిపుడు క్లాస్‌మేట్స్. అత్తా ఒక్కింటి కోడలే రిఫర్డ్స్ ఒకప్పుడు రెగ్యులర్సే; రాత్రయితే ఈగల్ని ఈజీగా చంపొచ్చు... ఇత్యాది మాడ్‌నిజాలు బోధిస్తూ క్లాస్ టైమ్స్‌లో కేంటీన్‌లో గడుపుతూ ఉంటాడు.

'పాపం! అన్యాయమండీ. మరీ పదో సారి పరీక్షకెళ్ళాలంటే చాల ఇదిగా ఉంటుందండి' అని ఎవరైనా జాలిచూపితే, 'ఛ నాదేముందండీ అఫ్టరాల్ గుంటూరులో రాజారావు అనే అతను ఎం. బి. చదువుతూ కూతురు పెళ్ళికూడ చేశాడు. పురుషోత్తం అని నా సీనియర్‌లేండి, ఇప్పుడు ఫిఫ్తియర్‌లో ఉన్నాడు. అతనికప్పుడే ఐదుగురుపిల్లలు. అంతెందుకు మన చింపాంజీ ట్యూటరుగాడులేడా వాడు పధ్నాలుగుసార్లు వెళ్ళి వెళ్ళి ఇకనే వెళ్లలేను బాబోయ్ అని వి. సి. కి మొర పెట్టుకొంటే, ఆయన జాలిపడి ప్రమోషన్ ఆర్డరు ఇప్పించాడంట. ఇలా కట్టుకథలు, పిట్టకథలుచెప్తూ కాలం వెళ్ళబుచ్చుతుంటాడు చలపతి.

కాలచక్రం గిరగిర తిరిగిపోతోంది. మెడికల్ కాలేజీలో కొత్తగా ఎంతోమంది చేరుతున్నారు. ఎంతోమంది వదలిపెడుతున్నారు. మళ్ళీ పరీక్షలు దగ్గరికి వస్తున్నాయని అప్పుడప్పుడు క్లాసులకు వెళ్ళడానికి నిశ్చయించుకున్నాడు చలపతి. ఒకానొక మాంఛిరోజున ప్రొఫెసర్ క్లాసు తీసుకొంటూ 'ఏస్పైడ్ లివర్ పెద్దది' అని చలపతిని ఒక చిన్న ప్రశ్నవేశాడు. చలపతి బుర్రలోకూడ చిన్న అనుమానం వచ్చింది. రెండు నిమిషాలు లేటంటు పిరియడ్ తరువాత 'మనకుండేది ఒక్కటివరేసర్! అది కుడివైపు ఉంటుంది.' అని తక్కువ జవాబిచ్చాడు. ఇంకేముంది ప్రొఫెసరు పొంగిపోయాడు అబ్బాయిలు డంగైపోయారు. అమ్మాయిలు ఐస్పైపోయారు. కాని ముందు

బెంచీలో కూర్చున్న సిరిష మాత్రం ఫుసుక్కున నవ్వింది.

చలపతికి కోపం కట్టలు తెంచుకు వచ్చింది. అహం నురగలు కక్కుకుంటూ పొంగింది. గుడ్డొచ్చి పిల్ల నెక్కిరిస్తుందా? ఏమ్! అమ్మాయిగా! నేను కాలేజీలో చేరేటప్పటికి నువ్ ఎ. బి. సి. డి. లు నేర్చుకొంటూ ఉండి ఉంటావు. అలాంటిది నన్నుచూసి కీ, కీ అని వెకిలి నవ్వులు నవ్వుతావా ?' అని మనస్సులో అనుకొని ఓసారి ఆ అమ్మాయివంక క్రూరంగా చూసి, 'సిరీషా! నీ కళ్ల ఎదుటే నేను ఎనాటమీ పాసవుతాను. ఇదేనా ప్రతిజ్ఞ' అని శపథం చేశాడు. తరువాత ఒక వారంరోజులు పుస్తకాలు ముందేసుకొని చదివేడు. కాని అప్పటికే ప్రతిజ్ఞపవర్ తగ్గిపోయింది. మళ్లీ మునపటలా తయారయ్యాడు.

కొన్నిరోజులు తరువాత, ఎ. డి. పి. ఓరల్స్ ఉన్నాయని, ఓ రోజు చలపతి మ్యూజియంలో కూర్చొని చదువుకొంటుంటే రెండు కుర్చీల ప్రక్కన సిరిష వచ్చి కూర్చొంది. ఆ అమ్మాయివైపు చూపొకటి విసిరి, మళ్లీ పుస్తకంలో నిమగ్నమయ్యాడు చలపతి.

'ఏవండీ!'

'......................!'

'ఏవండీ!'

అనుమానం వచ్చి నలువైపులా చూసాడు చలపతి. ఎవ్వరూలేరు. అయితే ఈ అమ్మాయి నవ్వే నన్నమాట పిలిచేది అని అనుకొని 'ఏమిటండీ?' అన్నాడు.

# ఒక ప్రేమకథ

'మరేం లేదండి. పోస్టీరియర్ ట్రయాంగిల్ ఎన్నిసార్లు చదివినా అర్థం కావటం లేదండి. ఒకసారి ఎక్స్‌ప్లయిన్ చేస్తారా?'

చలపతి శరీరం ఒకసారి చల్లబడిపోయింది. చచ్చేంరా నాయనా? చిన్నప్పుడు ఆల్జీబ్రాలా అసలు ఈ ట్రయాంగిల్స్ అంటేనే మనగుండె గుభేలు మంటుందే', అని అనుకొని, 'కన్నింగ్‌హామ్ వాల్యూమ్‌లో బాగ ఇచ్చాడు కదండీ. అది చదవండి. దాన్ని 'బైబిల్ ఫర్ ఎనాటమీ స్టూడెంట్సు' అంటారు తెల్సా'.

అదే చదివేసనండి, కాని ఏమీ అర్థం కాలేదు.'

'అరే అలాగా! రేపు మాకు ఓరల్స్ ఉన్నాయి. నేను ఈ రోజు ఎలాగైనా సాఫ్ట్‌పార్ట్స్ కంప్లీట్ చేద్దామను కొంటున్నాను. కాబట్టి మీరు మరోలా అనుకోకపోతె రేపు ఇదే టైమ్‌కి ఇక్కడకురండి ఎక్స్‌ప్లయిన్ చేస్తాను' అని చెప్పి మెల్లగా తప్పించుకొన్నాడు.

'సరేలెండి. రేపు ఇదే టైమ్‌కి ఇక్కడికి వస్తాను' అని తియ్యగా చెప్పి వయ్యారం వలకబోస్తూ వెళ్లిపోయింది సిరీష.

ఆమె వెళ్లిపోగానే చలపతికి చదువు సాగలేదు. అబ్బ ఎంత అందంగా ఉంది. అందానికి తగ్గ పేరు సిరీష. అపును అచ్చం సిరీష కుసుమంలా నాజూగ్గా ముట్టుకుంటే మాసిపోయేలా ఉంది. ఇలా ఆమె గురించి ఆలోచిస్తున్న చలపతికి వో చిన్న అనుమానంకూడ వచ్చింది. అసలు ఎనాటమీ డిపార్ట్‌మెంటు గొడ్డుపోయినట్లు నన్నే అడిగిందేంటి? నిజంగా అడిగిందా? లేక ఏడిపించడానికి అడిగిందా? అసలు నేను క్రానిక్ రిఫర్డ్‌నని తెలియదేమో బహుశా రెగ్యులర్ అని అనుకొంటుందేమో ? కాని ఆమె అడిగే తీరుచూస్తె సీనియర్‌గానే అడిగినట్లనిపించింది. ఆరోజు చలపతి అసలు నిద్రపోలేదు. ఓరల్స్ సంగతికూడ లెఖ్ఖచేయకుండా ట్రయాంగిల్స్ గురించి శ్రద్ధగా చదివేడు. బహుశా పబ్లిక్‌కికూడ అంత శ్రద్ధగ చదవలేదేమో! ఎదురుగా 'గ్రాంటు అట్లాసు', 'హెడ్ అండ్ నెక్ వాల్యూమ్' 'గ్రేస్ఎనాటమీ' 'శివశంకర్స్ ఎనాటమీ మేడీజీ'లలో ట్రయాంగిల్స్ అన్నీ ఏకబిగిన చదివేడు. మిధ్రిడిన్ వేసుకొని మూడుగంటలవరకు చదివి నిద్రపోయాడు.

మరుసటిరోజు రిఫర్డ్స్‌కి, రెగ్యులర్స్‌కి కలిపి ప్రొఫెసర్ క్లాసు తీసుకొంటున్నపుడు చలపతిని చూసి ఓ చిరునవ్వు నవ్వింది సిరీష. ఆ నవ్వుకు తను రిప్లై ఇచ్చాడు.

ఆరోజు మధ్యాహ్నం ఓరల్స్ తరువాత మ్యూజియంలో సిరీషకు పోస్టీరియర్ ట్రయంగిల్‌తోపాటు అన్ని ట్రయాంగిల్స్ గురించి ఒక్క అనుమానం లేకుండా చెప్పేశాడు చలపతి.

'అంతా అయ్యాక, ఆశ్చర్యంగా నోరు తెరుస్తూ 'ఇంత సబ్జక్టు ఉంది. ఇంత టీచింగ్ కెపాసిటీ ఉంది. మరైతే మీ పరీక్షలు ఎందుకు పోతున్నాయండీ?' అమాయకంగా అడిగింది సిరీష.

అప్సరసలాంటి ఒక అమ్మాయి తన



చ కాల్లాంటి కళ్లు తిప్పుతూ ఒక అబ్బాయిని గొప్పగా పొగిడితే ఆ అబ్బాయికి ముందు గుండైనా ఆగిపోవచ్చు, మూర్ఛయినా పోవచ్చు, లేక మూగవాడైనా కావచ్చు. చలపతిమాత్రం మూడో పాజిబిలిటీకి గురైయ్యాడు. తాత్కాలికంగా మూగవాడైపోయాడు. రెండుమూడు నిముషాలలో తేరుకొని 'సిరీషగారూ ఒకమాట చెప్తాను వినండి. ఒకసారి పరీక్షపోతే దాన్ని పొరపాటంటారు. రెండోసారి పోతే గ్రహపాటు అంటారు. మూడోసారిపోతే దాన్ని అలవాటు అంటారు. కాబట్టి పరీక్షలు పోవడం అల


మార్గో సబ్బు ఒక్కటే ఒక్క శుభ్రపరచడానికేగాక ఎంతో వుపకరిస్తుంది. చలికాలంలో గాని ఎండాకాలంలో గాని చర్మాన్ని రక్షిస్తుంది

# ఎందుకంటే మార్గోలోనే వేపనూనే వుంటుంది






మార్గో సబ్బు నురుగు వెన్నలా వుంటుంది. సహజమైన వేపనూనెసమృద్ధిగా వుంటుంది. లావణ్యంతో చర్మాన్ని పోషించడానికి కావలసిన జిడ్డు పదార్థము. వేపయొక్క పూతినాశక గుణములు అంటురోగములను రానియదు. మార్గో చర్మాన్ని మృదువు పరచి మచ్చలను పోగొడుతుంది. అంతేగాక మార్గోలోనున్న దుర్గంధాన్ని పోగొట్టి వేపనూనె గంటలకొద్దీ తాజాగా నవ నవ లాడింపజేస్తుంది. హానికరంగాని వెన్నవంటి మార్గో సబ్బు మీ కుటుంబ మంతటికీ ఎంతో వుత్తమమైనది!

## మార్గో సబ్బు

మీ చర్మాన్ని
మృదువుగాను,
సున్నితముగాను వుంచును

కలకత్తా కెమికల్సువారి తయారి

CCM/4183

# ఒక ప్రేమకథ

తాళ్ళిపోయింది.' కిలకిల నెలయేగలా నవ్వింది సిరీష. నలభై వేల ఓల్టేజీగల నవ్వది. 'భలే తమాషాగా మాట్లాడుతారే.'

మళ్ళీ అప్పడా హోటల్లో పూరీలా ఉబ్బిపోయాడు.

'ఇందాక మీరు చెప్పింది చాల బాగ అర్ధమయ్యిందండి. మన ఎ. డి. పి. హేండ్ కర్చీఫ్‌ని, ఏప్రన్‌ని అటూ ఇటూ తిప్పి చెప్పినా ఇంతబాగ అర్ధం కాదండి. మీకేమీ శ్రమ అనుకోకపోతే అప్పుడప్పుడు అర్ధం కానివి చెప్తూ ఉండండి వెరిమెని థేంక్స్' అని చెప్పి వెళ్లిపోయింది.

ఆరోజునుండి చలపతి మరీ గట్టిగా చదవడం బిగిన్ చేసాడు. గ్రేస్ ఎనాటమీలో పేజీల్ని చెదపురుగులా తినేస్తున్నాడు. ఒక రోజు రాత్రి రెండుగంటలకు చలపతి చదువుతూండగా లైటు వెలగడం చూసి వాళ్ల రూంమేటు 'చలపతీ! నువ్వు మవ్వేనా?' అని ప్రశ్నించాడు.

'అవును నేను, నేనే!' అని సీరియస్‌గా చెప్పి 'గ్రే'లో మేస్టిగేటింగ్ మజిల్స్ నమలడం ప్రారంభించాడు.

అసలు చలపతి చాల మారిపోయాడు. మునుపు తొమ్మిదైతే కాని అతనికి తెల్లవారేదికాదు. కాని ఇపుడు ఎర్లీమార్నింగ్ ఐదుగంటలకే లేచిపోతున్నాడు, మునుపు కనీసం రెండురోజులు కొకసారైనా సినిమాకు వెళ్లకపోతే అతనికి మతిపోయేది. కాని ఇపుడు 'నగరంలో చిత్రాలు' ఏమున్నాయోకూడ తెలియదు. మునుపు నెల మొదట్లో విల్స్, నెలమధ్యలో బ్రిస్టల్, నెలాఖరులో చార్‌మినార్ రోజూ తప్పకుండా రెండుపాకెట్లు కాల్చేవాడు. కాని ఇప్పుడు సిగరెట్లవాసనే అతనికి కిట్టదు. మరీ ఆపుకోలేనప్పుడు సిగరెట్లు తాగేవారికి చేరి దగ్గరలో నుంచొని వాళ్ళు వదిలే పొగను ఆస్వాదించి తృప్తిపడేవాడు.

అది ఒకరోజు మొట్టమొదట క్లాసులో సిరీష నవ్వినప్పటినుండి ఆరోజువరకు ప్రపంచంలో ఉన్నవారందరికి వయస్సు రెండునెలలు పెరిగింది. క్లాసు అయిన తరువాత సిరీష మందహాసంచేస్తూ 'చలపతిగారూ! రేపు హార్ట్ ఎక్స్‌ప్లెయిన్ చేస్తారా! కొంచెం కష్టంగా ఉంది.'

ఓ తప్పకుండా! రేపు మధ్యాహ్నం రెండుగంటలకు మ్యూజియంకు వచ్చెయ్యండి.


మరునటిరోజు మ్యూజియంలో సిరీష చలపతి ఎదురెదురుగా కూర్చున్నారు. ఆరోజు ఎందుకో సిరీషను చూస్తుంటే సబ్జక్టు చెప్ప బుద్ధికాలేదు. తిండంటే పడి చచ్చిపోయే విశ్వనాధం ఒకరోజున తను చూసిన అందమైన అమ్మాయిని వర్ణిస్తూ అన్నమాటలు గుర్తుకు వచ్చాయి.

'ఒరేయ్ చలపతీ, ఆ అమ్మాయి ఎలా గుందనుకొన్నావ్! పంపర పనసపండులా ఉందిలే మైసూర్ పాక్‌లాంటి ముక్కు, కోవా కజ్జికాయిల్లాంటి కళ్ళు, పనసతొనల్లాంటి పెదాలు దానిమ్మగింజలవంటి పళ్ళు, బూరెల్లాంటి బుగ్గలు. అబ్బ! చూస్తుంటే కొరుక్కుతినేయా అనిపించిందనుకో.' సిరీషను చూస్తుంటే చలపతికి కూడ అలాగే అనిపించింది మనసులో. 'షి ఈజ్ ఎస్వీట్ లవ్‌లీ డార్లింగ్' అని అనుకొన్నాడు. రెప్పవెయ్యడం మర్చిపోయి అలాగే చూస్తున్న చలపతితో 'అదేంటండీ అలా చూస్తున్నారు' అని అంది.

'ఆ! ఏంలేదు' ఇది కలయా, నిజమా లేక స్వప్నమాయా? అని అనుమానం వచ్చింది. 'కొంపతీసి మీరు ఘనిమండి దివికి దిగివచ్చిన అప్సరసకాదు కదా?'


## వాస్తవమైన పరీక్షలతో ల్యూర్ హెక్సా కాలమైన్ ఆరురెట్లు ఉత్తమమైనదని ఋజువు చేయబడినది

1 ల్యూర్ హెక్సా కాలమైన్ చిక్కని మరియు క్రీమ్ లాంటిది.




2 ల్యూర్ హెక్సా కాలమైన్ చర్మములో బాగుగా ఇంకిపోతుంది.




3 ల్యూర్ హెక్సా కాలమైన్ చర్మముపై రెండు కాలముల పాటు నిలుస్తుంది.



4 ల్యూర్ హెక్సా కాలమైన్ సూర్యరశ్మి, గాలి, వానలనుండి రక్షిస్తుంది.



5 ల్యూర్ హెక్సా కాలమైన్ తనలో గల విశిష్టమైన పదార్థములతో చర్మాన్ని పోషిస్తుంది.



6 ల్యూర్ హెక్సా కాలమైన్ ఒకసంపూర్ణమైన మేకప్ మరియు ఒక విశిష్టమైన పౌడరు మూలం



మీ చర్మసౌందర్యం కొఱకు మీ ఉత్కృష్ట మైన వర్ఛస్సు కొఱకు ల్యూర్ హెక్సా కాలమైన్



సమాధానంగా కోలినోస్ నవ్వు నవ్వింది సిరీష.

ఆశ్చర్యంనుండి నెమ్మదిగా తేరుకొని, 'సిరీషగారూ! హార్ట్ అంటే ఏంటండి?'

'గుండె' మృదువుగా జవాబిచ్చింది.

'ఇంకేం అర్థంలేదా?'

'హార్ట్ అంటే గుండె కదండీ!'

'హార్ట్ అంటే ఇంకో అర్థంగూడ ఉందండీ, 'హృదయం.'

చిరునవ్వు నవ్వింది సిరీష.

'అవునండీ ఎనటామికల్ హార్ట్‌కి మన శరీరంలో శాశ్వతస్థానం. కాని ఈ అర్థంకల హార్ట్‌కి మనలో శాశ్వత స్థానంలేదు. దాన్ని ఎప్పుడో ఒకప్పుడు ఎవరికో ఇచ్చేయక తప్పదు...సిరీషగారూ! మీ హార్ట్‌ని ఎవరి కైనా ఇచ్చారా?'

చీరచెంగు వేలుకు చుట్టుకొంటూ బోల్డు సిగ్గుపడి పోయింది సిరీష. కాని చురుకుదనం కొంచెం ఎక్కువ ఉన్న అమ్మాయి కాబట్టి గడుసుగా 'ఇచ్చాను' అని సమాధానం చెప్పింది.

'ఆ అదృష్టవంతు డెవరో నేను తెలుసుకోవచ్చా?'

'ఉహూ' అంటూ అ. ఆ. ఇ. ఈ, ఉ ఊ లు చెప్పింది.

'ప్లీజ్ చెప్పరా?'

'ఉ ఊ'

'పోనీలెండి! అంత రహస్యమైతే దాచు కోండి. చెప్పమని మిమ్మల్నేమీ బలవంతం పెట్టను.' అంటూ ఎనటామికల్ హార్ట్ గురించి క్షుణ్ణంగా తాను బట్టీ పెట్టిం దంతా చెప్పేశాడు

తరువాత ఇలా ఆమె అడగడం అతను చెప్పడం చాలాసార్లు జరిగింది.

కిడ్నీ ఎక్స్‌పోజర్, ఫేటల్ సర్క్యులేషన్, సాఫ్ట్‌పార్ట్స్ లాంటివి అడిగి చెప్పించుకొనేది

ఇనిస్టిట్యూషనల్ ఎగ్జామ్స్ అయి పోయాయి. క్లాసులో ప్రొఫెసరు చలపతిని 'చలపతీ! నువ్వు చలపతివేనా?' అని అడిగేడు.

'నిజంస్సార్! నేను చలపతినే' అని దృఢంగా మరోసారి జవాబిచ్చేడు. కొన్ని రోజులకు అసలు పరీక్షలు వచ్చేశాయి. గడ్డాలు, మీసాలు పెంచుతూ చిక్కి శల్యమైపోతూ తెగ చదివేశాడు చలపతి.


RPC

RINGWORM Ointment

SELTEX

PHARM & MEDICO

ECZEMA·SKIN-ITCHES·BOILS·COLD CRACKS·PIMPLES

MFGRS. PHARMA-MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

ఏజంట్లు: (1) సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణ వీధి, విజయవాడ –1 (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం.ప్ర.)




శింగార్ కాజల్
దేదీప్యతపై చూపా!

మీ ప్రపంచాన్ని తేరి చూడండి. దానిని జయించండి. మీ దేదీప్యమైన నేత్రాలతో. ఆ మృదులమైన శింగార్ కాజల్ సహజ సౌందర్యాన్ని అద్ది వుంచుతుంది. దీనితో పాటు ఆరోగ్యవంతమైనది. మరియు కన్ను అంత ప్రాకదు, ముఖమంత అవదు.

శింగార్

కాజల్




పేరమౌంట్ ప్రాడక్ట్స్,
809, ప్రసాద్ చాంబర్స్,
బొంబాయి-4 (బి.ఆర్.)

PRATIBHA 152-13-TEL

అప్పుడే ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ కూడా వచ్చింది. పరీక్షలు అయిపోయాయి. బ్రహ్మాండంగా రాశాడు. తన హార్ట్‌మీద చేయి వేసుకొని నిద్రపోవడం అలవాటు చేసుకొన్నాడు చలపతి.

ఓరల్స్‌లో ఎగ్జామినర్ 'యు ఆర్ అన్‌ఫిట్' అని అన్నాడు.

'సార్ !' భయంతో అరిచాడు చలపతి.

'టుబి ఇన్ థర్డ్ ఇయర్' అంటూ తాపీగా పూర్తి చేశాడు, ఎగ్జామినర్.

'థేంక్యూ సార్, థేంక్యూ' అని చెప్పేసి రూంలోనుండి బయటకి వచ్చేశాడు. పదిహేను రోజుల్లో రిజల్ట్సు పేపర్లో వచ్చేశాయి.

* * *

ఆ రోజు. ఆ రోజు సిరీష చలపతిని చూసి నవ్వినప్పటినుండి ఆ రోజుకు ప్రపంచంలో ఉన్నవాళ్లందరి వయస్సు ఆరు నెలలు పెరిగింది. చిన్నచిన్నపూలు డిజైన్ ఉన్న బాటిల్ గ్రీన్ సింథటిక్ ఫైబర్‌చీర, దానిమీద మేచింగ్ 'హాకోబా'బ్లవుజు, మెడలో ఒంటిపేట ముత్యాల గొలుసు, వేసుకొని, లూజుగా వేసుకొన్న ఒంటి జడలో ఓ తెల్లటి ఒంటరి రోజా పువ్వు కుడివైపు పెట్టుకొని బీచిలో కూర్చుంది సిరీష.

ఆమె ప్రక్కనే ఇసుకలో కూర్చున్న చలపతి, 'చీర చాల బాగుంది సిరీషా. అందులో నువ్ కట్టుకొంటే మరీ బాగుంది.'

'అయితే రోజూ ఇదే కట్టుకుంటా లెండి' చిన్న జోకొకటి వేసింది.

దానికి ఇద్దరు నవ్వుకొన్నారు.

అలా శూన్యంలోకి చూస్తూ 'నేనంటే ముందునుంచి నీ కెందుకంత ఇష్టం సిరీషా? నాలో ఏం చూసి ప్రేమించావ్?'

'ఏం చూసేంటి? మనిషిని చూసి, మనసును చూసి.'

'కాదు అసలు సంగతి చెప్పవూ?'

'చెప్పను.'

'ప్లీజ్!'

'సరే నిజం చెప్పమంటారా? అబద్ధం చెప్పమంటారా?' పాతాళభైరవిలో రాజకుమారుడిలా ప్రశ్నించింది.

'అబద్ధం ఎందుకు? నిజమే చెప్పు.'

అయితే ఒక చిన్నకథ చెపుతాను వినండి. అనగా అనగా ఒక మెడికల్ కాలేజీ. ఆ

## ఒక ప్రేమకథ

కాలేజీలో ఇద్దరమ్మాయిలు మూడవ సంవత్సరం చదువుకొంటున్నారు. వారిలో ఒక అమ్మాయి పేరు సిరీష. మరొక అమ్మాయిపేరు సుధ. ఇద్దరూ ప్రాణ స్నేహితులు. వారు ఒకరోజు ఎనాటమీ థియేటరులో పిచ్చాపాటీ మాట్లాడు కొంటూండగా టాపిక్ రిఫర్డ్స్‌మీదకు మళ్లింది. సుధ, చలపతి అనే రిఫర్డ్‌ను చూపెడుతూ 'అతను ఎనాటమీ పాసు అవ్వాలంటే ఇంకొక పంచవర్ష ప్రణాళిక పడుతూంది' అని అంది.

సిరీషకు ఆ అబ్బాయంటే అభిమానం కాబట్టి సుధ అన్నమాటలకు కోపంవచ్చి 'క్లాసులకు రాడు, చదవడు కాబట్టి పరీక్షలు పోతున్నాయి. లేకపోతే ఎప్పుడో పాస్ అయ్యేవాడు. కావాలంటే పందెంకట్టు నేను అబ్బాయిని పాస్ అయ్యేలా చేయగలను' అని అంది. ఇక తక్కినదంతా డైరెక్ట్‌గా చెప్తాను వినండి. పందెం అంటే పందెం అనుకొన్నాం పండక్కి 'సీమెన్స్ స్టోరు'లో బాటిల్‌గ్రీన్ సింథటిక్ ఫైబర్‌చీర కొంది. నేనేమో వైలెట్ కలర్‌లో చిన్న చెక్సు ఉన్న టెరీన్‌చీర కొన్నాను. గెలిచిన వాళ్లకి వాళ్లు కొన్న చీర ఇచ్చేయాలని పందెం కట్టుకొన్నాం. పందెం మూలాన పండక్కి చీరకట్టుకోవడం పోస్ట్‌పోన్ చేశాం. దృఢంగా నిశ్చయించుకొన్నాను. చాల రోజులు ఆలోచించాను. పందెం అయితే ఈజీగానే కట్టానుగాని దాన్ని గెలిచే ఉపాయం ఏమీ దొరకలేదు. మిమ్మల్ని కూర్చోపెట్టి చదివించే అవకాశం అసలు లేదు.

పోని మీకు బుద్ధి వచ్చేటట్లు చెపుదామనుకొంటే అది మంచి మెథడ్ కాదనిపించింది. చివరికి ఒకటి ఆలోచించాను. ముందు మిమ్మల్ని ఎలాగైనా ఆకర్షించాలి. నా అందంలో నాకామాత్రం నమ్మకముంది. తరువాత మిమ్మల్ని ఎలాగైనా చదివించాలి. అందుకే మిమ్మల్ని ఎప్పుడూ సబ్జక్ట్సు తెలియని దానిలా అడిగేదాన్ని. అలా అడిగితేనైనా మీరు చదువుతారని. నేను ఆశించిందే జరిగింది...కాని...హార్ట్ గురించి చెప్తూ నా హార్ట్‌నే దోచుకుంటారని కలలోనైనా ఊహించలేదు. పందెం పందెంలా ఉండక మనిద్దరి మధ్య బంధం అయి కూర్చొంది'. నెమ్మదిగా ముద్దుముద్దుగా మురిపాలు ఒలికిస్తూ చెప్పింది సిరీష.

పందెం గెలిచాను. అనుకొన్నట్లుగా సుధ ఈ బాటిల్‌గ్రీన్ చీర ఇచ్చేసింది. ఈ చీరతోపాటు ఒక రత్నాన్ని కూడా పొందే అదృష్టం దక్కింది.' ఇసుక చేతిలో తీసుకొని చలపతి కాళ్లమీద పోస్తూ ...అంది.

నిజం !!! అంటూ వింతో ఆప్యాయంగా భార్య నుదుటిమీద చిన్న ముద్దు పెట్టేడు చలపతి. ●

## నాయికా స్తవమ్

వందే యూత్వ్ మర్దనీ
వందే పార్టీ వర్ధనీ
వందే జవహర్ పుత్రికాం
వందే మౌక్తిక శత్రికాం
వందే సిక్ వినాశనం
వందే పాప విమోచనం
వందే 'భుట్టో' వివదాం
వందే 'బంగ్లా' వరదాం
వందే ముజీబు రక్షాకరం
వందే భారత యశకరం
వందే ప్రధానామాత్యణీ
వందే పదవి దాయిణీ
వందే దీన బాంధవీ
వందే గరీబీ నిర్మూలనకరీ
వందే గందగీ క్షాళనకరీ
అనుదినం భవచ్చరణం భజామి
అనుదినం భవన్నామం జపామి
అనుదినం భవద్రూపం స్మరామి
మమ తత్ఫలం దేహి దేవి
మమ మినిస్టరీ గిరి కురు
మమ పార్టీ టిక్కెట్ కురు
అహం తవ పాదధూళిం
అహం తవ పాద రక్షం
నమస్తే 'ఇండియా ప్రియదర్శిణీ'
నమస్తే 'ఇంద్రా గాంధీ నెహ్రూ'
నమస్తుం..
నమస్తే నమస్తే నమః
ప్రతిదినం నాయికా స్తవమ్ పఠేత్
రాజకీయ సుఖం లభేత్!!

బి. శ్రీరామరెడ్డి